క్లుప్తంగా

నేటి నుంచి మారెమ్మతల్లి ఆలయంలో ఉత్సవాలు

కల్లూరురూరల్: కల్లూరు ఎన్ఎస్పీ క్రాస్‌రోడ్ లోని శ్రీశ్రీశ్రీ మారెమ్మతల్లి అమ్మవారి ఆలయంలో సోమవారం నుండి దేవీ శరన్నవరాత్రి బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు అనిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు, మాణిక్యమ్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో బతుకమ్మ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

జిల్లా కమిటీలో ప్రాధాన్యత

మధిర: తెలంగాణా రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీలో మధిర మున్సిపాలిటీకి చెందిన కార్మికులకు ప్రాధాన్యత కల్పించారు. ఈ మేరకు శనివారం ఖమ్మంలో తెలంగాణా రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలో కమిటీ ఎన్నుకున్నారు. రుద్రారపు మార్తమ్మను ఉపాధ్యక్షురాలిగా, మార్తమ్మ, పుల్లూరి శ్రీను, ఆర్ సునీల్, రాధను కార్యవర్గ సభ్యులుగా నూతన కమిటీలోకి తీసుకున్నారు. ఎన్నికైన వారిని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు అభినందించారు.

యూనియన్ ఉపాధ్యక్షుడిగా కృష్ణ

కల్లూరు: జిల్లా మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉపాధ్యక్షుడిగా కల్లూరు మున్సిపాలిటీకి చెందిన ఊడల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.వజీర్‌మీయా ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరిగిన వారిని ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా చింతపల్లి శ్రీను, కౌన్సిల్ సభ్యులుగా యశోద, అంజలి, సీతమ్మలు ఎన్నికయ్యారు. ఈ మేరకు వారికి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సీపీఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రొజెక్టర్ వితరణ

ఎర్రుపాలెం: మండలంలోని గుంటుపల్లిగోపవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అయ్యవారిగూడెం సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు రూ.60 వేల విలువైన ప్రొజెక్టర్, మల్టీమీడియా స్పీకర్లను వితరణగా అందజేశారు. ఈ మేరకు శనివారం వితరణ చేసిన వాటిని ఎంఈఓ బి.మురళిమోహన్‌రావు, దాతతో కలిసి ప్రారంభించారు. హెచ్ఎం సాదు వెంకమ్మ, కాంప్లెక్స్ సెక్రెటరీ అనుమోలు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, హనుమంతరావు, ఉపాధ్యాయిరాలు జయంతి ఉన్నారు.

వాటర్ ప్యూరిఫయర్, బ్యాగులు, టేబుళ్లు..



బ్యాగులు అందజేస్తున్న దాతలు

కల్లూరు/కల్లూరురూరల్: ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్‌రావు, ప్రముఖ వ్యాపారి దోసపాటి శ్రీనివాసరావుల మనుమడు పసుమర్తి పద్మనిహాన్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో వాటర్ ప్యూరిఫయర్, కళాశీవాడ, శాంతనగర్ పాఠశాలలో ఆఫీస్ టేబుళ్లు, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసారు. కుంచాల గురవయ్య, కనకపూడి జయరాజు, రాంబాబు, ఉపేందర్, వీరేంద్ర, ప్రవీణ్, ఖమ్మంపాటి వెంకట్, గోపిరెడ్డి, రాంబాబు ఉన్నారు.

వైద్య శిబిరం

ముదిగొండ: ముదిగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు అరుణాదేవి, సునయన విద్యార్థినులు, మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయుష్ హోమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, ఫార్మసిస్ట్ సత్యావతి, బీఆర్ఎస్‌కె వైద్యులు చంద్రప్రకాష్, అమూల్య, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు

ఎర్రుపాలెం: తెలంగాణా తిరుపతి జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో శనివారం బీజేపీ నాయకులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పారిశుద్ధ్య పనులను నిర్వహించి చీపుర్లతో ప్రాంగణం శుభ్రపరిచారు. నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, పుప్పాల చంద్రమౌళి, ధనంజయశర్మ, గోపాలరావు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పుల్లారావు, కృష్ణయ్య, కృష్ణారావు,నాగేశ్వరరావు, ఈశ్వరయ్య ఉన్నారు.

నేడు సమీక్ష

కారేపల్లి: దసరా పురస్కరించుకుని మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ కోటమైసమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో ఆధ్వర్యంలో నిర్వహించే జాతర ఏర్పాట్లను పురస్కరించుకుని, అధికారులతో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నేడు (ఆదివారం) సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు.

పరామర్శ..

తల్లాడ: మండలంలో శనివారం పలు కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పరామర్శించారు. కుర్నవల్లిలో మాజీ సొసైటీ చైర్మన్ రాఘవరెడ్డి, నరసింహారావుపేటలో పిన్ని ప్రశాంత్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

శరన్నవరాత్రి శోభ..



రేపటి నుంచి మండపాల్లో దుర్గమ్మ ప్రతిష్ఠ పూజలు

- ఆకర్షణీయంగా అమ్మవారి విగ్రహాలు
- నియమ నిష్టలతో దీక్షలు



వివిధ రూపాలలో అమ్మవారి విగ్రహాలు

సండే స్పెషల్

సత్తుపల్లిటౌన్: దసరా పండుగ సందర్భంగా అమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాలకు మండపాలు ముస్తాబయ్యాయి. సోమవారం నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అమ్మవారిని వివిధ అవతరాలలో పూజించనున్నారు. ఈ ఉత్సవాల కోసం సత్తుపల్లిలో వివిధ రూపాలలో అమ్మవారి విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. ఈ విగ్రహాల విక్రయాలు జోరందుకున్నాయి.

ఆకర్షణీయంగా అవతరాలు..

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో రోజుకో అవతరంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. శ్రీబాలత్రిపుర సుందరీదేవి, శ్రీగాయత్రిదేవి, శ్రీఅన్నపూర్ణాదేవి, శ్రీకాత్యాయనిదేవి, శ్రీమహాలక్ష్మి, శ్రీలలిత త్రిపురసుందరి దేవి, శ్రీ మహాచండీ దేవి, శ్రీసరస్వతీదేవి, శ్రీ దుర్గాదేవి, శ్రీ మహిషాసుర మర్ధని, శ్రీ రాజరాజేశ్వరిదేవిగా ఆలయాలు, మండపాలలో అమ్మవారిని ఇలా అవతారాలలో పూజిస్తారు. అమ్మవారి రూపాలను బట్టి పూజలు, వివిధ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ప్రత్యేక మాలధారణలు, దీక్షలు..

శరన్నవరాత్రి ఉత్సవాలలో కొలిచే అమ్మవారి కోసం భక్తులు ప్రత్యేకంగా మాలధారణ స్వీకరించటం ఆనవాయితీ. ఎక్కువగా భవనీమాలధారణలు, శ్రీలలితాదేవి మాలధారణలు స్వీకరిస్తున్నారు. నియమ నిష్టలతో చేపట్టే ఈ దీక్షల్లో ఎరువురంగు వస్త్రా ధారణతో భవానీమాల దీక్షలు, ముదురు కుంకుమరంగు వస్త్రాధారణతో శ్రీలలితాదేవి దీక్షలు చేపట్టేందుకు భక్తులు సిద్ధమయ్యారు.

ఏడాది కష్టం..



విగ్రహాల తయారీ, అమ్మకానికి ఏడాది కష్టం పడుతుంది. మూడు అడుగుల నుంచి పది అడుగుల విగ్రహం వరకు తయారు చేశాం. తొమ్మిది రకాల రూపాలలో విగ్రహాలు రూపొందించం. మట్టి, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేశాం. రూ.4వేల నుంచి రూ.16వేల వరకు విక్రయిస్తున్నాం.

– వి.చిన్న, సత్తుపల్లి, కళాకారుడు

శ్మశానవాటిక ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ శ్మశానవాటికకు రోడ్డు లేకుండా పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. హనుమాన్ బజార్ శ్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసి శాశ్వతరోడ్డును నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ వాసులు శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ యు.గురులింగంకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబంలో మరణం సంభవిస్తే శ్మశాన వాటికకు వెళ్లలేక రోడ్డు పైనే దహనసంస్కారాలు చేసుకోవలసి వస్తుందన్నారు. అధికారులు సైతం కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందిచి హనుమాన్ బజార్ శ్మశాన వాటికకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, గుడిమెట్ల రజిత, సాంబశివరావు, మోహనరావు, సుధాకర్, రమణ, సీతారాములు, వెంకటేశ్వరరావు, సామేలు, కృష్ణ, ప్రమీల, విజయ, సుజాత, మంగ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదికి సత్కారం



సత్కరిస్తున్న న్యాయవాదులు

సత్తుపల్లి: ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన సత్తుపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది షేక్ బుజ్జిసాహెబ్‌ను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంబార్ న్యాయవాదులు దంతాల నారాయణ, పురుషోత్తం, హేమంత్, మణికుమార్, నాగేశ్వరరావు, వెలమర్తి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇసుక నాణ్యత పరిశీలన

మధిర: మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఇసుక డిపోను బీజేపీ నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, శివరాజు సుమంత్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుకను తక్కువ ధరకే అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇసుక నాణ్యత విషయంలో రాజీపడకుండా మంచి ఇసుకను పంపిణీ చేయాలని కోరారు. బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, రామయోగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు, స్వర్ణాకర్, పాపట్ల రమేష్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి సమ్మెలోకి 'భగీరథ' కార్మికులు

వైరా: పెండింగ్ జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన అధికారులు మూడు నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో దిక్కులేని పరిస్థితుల్లో ఆదివారం రాత్రి నుంచి సమ్మెకు పిలుపునిస్తున్నట్లు మిషన్ భగీరథ కార్మికుల సంఘం నాయకులు ప్రకటించారు. ఈ మేరకు వైరా ఎస్సైకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ నెల 7న రెండు నెలల జీతాలు చెల్లిస్తామని చెప్పిన అధికారులు నేటికీ చెల్లించలేదన్నారు.

యూరియా అందించడంలో విఫలం

కల్లూరురూరల్: వ్యవసాయ రంగానికి ఉపయోగపడే యూరియాను రైతులకు సకాలంలో అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు అన్నారు. ఈ మేరకు యూరియా అందించాలని పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ సాంబశివుడికు వినతిపత్రం అందించారు. మండల కార్యదర్శి కె.పుల్లారావు, నాయకులు మాల్యాద్రి, జె.పరిమళ, సరోజిని, ఎస్.మంగయ్య, కోటేశ్వరరావు, ప్రభు, వెంకట్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రామకృష్ణ

బోనకల్: ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు చిన్న రంగారావు, గోపాలరావు, నరసింహారావు, నిర్మల పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవానికి ముస్తాబు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడులో శ్రీ కనకదుర్గాదేవి ఆలయ 40 వార్షికోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 22నుంచి ఉత్సవాలు జరగనుండగా, 101 మంది భక్తులు భవానీ మాల ధరిస్తారని నిర్వాహకులు యార్లగడ్డ దయానంద్, యార్లగడ్డ సత్యవతి తెలిపారు. అంతేకాక శ్రీదుర్గాదేవి అమ్మవారిని తొమ్మిదిరోజుల పాటు తొమ్మిది అవతారాల్లో అలంకరిస్తామని చెప్పారు. ఇవేకాకుండా వార్షికోత్సవాల్లో భాగంగా 25వ తేదీన సత్తుపల్లి, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు, 29వ తేదీన సరస్వతి పూజ, కుంకుమ పూజ, చండీ హోమం జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 2న దసరా పండుగ సందర్భంగా సాయంత్రం అమ్మవారి ఊరేగింపు, 3వ తేదీన శ్రీదుర్గా పరమేశ్వరుల కల్యాణం, 4వ తేదీన బతుకమ్మ ఊరేగింపు, నిమజ్జనం ఉంటాయని వెల్లడించారు.

'మిస్ట్' విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు

సత్తుపల్లిరూరల్: మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో 2019–2023 బ్యాచ్ బీటెక్ ఈసీఈ విద్యార్థులు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. వీఎం.బంజరు గ్రామ శివారు సోమ్లానాయక్ తండాకు చెందిన కేలోతు ఫనీల్ రైల్వే జూనియర్ ఇంజనీర్‌గా చెన్నైలో ఉద్యోగం సాధించగా, కల్లూరు మండలం బత్తుపల్లికి చెందిన బానోతు సాయిరాం బెల్ (భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్)లో ప్రొబేషనరీ ఇంజనీర్‌గా బెంగళూరులో ఉద్యోగం సాధించాడని వెల్లడించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ శనివారం సన్మానించగా సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, వివిధ విభాగాధితులు డాక్టర్ ఎంవీ. రామచంద్రరావు, డాక్టర్ ఉదయ్‌కిరణ్ భార్గవ్ అభినందించారు.

ఫ్రెషర్స్‌డే వేడుకలు

పెనుబల్లి: పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే రాగమయి బహుమతులు అందించారు. దయానంద్, ఏఎంసీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, టేకుపల్లి శ్రీనివాసరెడ్డి, చీకటి రామారావు, చిన్నస్వామి, దాము, జీవన్, కిరణ్, బొర్రా కోటేశ్వరరావు, మాధవ్, నాయకులు, పాల్గొన్నారు.

పింఛన్లు పెంచాలని ఆందోళన



మధిర: ఆందోళన చేస్తున్న నాయకులు



కొణిజర్ల: చిన్నమునగాలలో..



తల్లాడ: తెలగవరంలో..

ఎన్నికల సమయంలో పింఛన్లు పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్‌దారులు శనివారం ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



సీమంతం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: తల్లిబిడ్డల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను పోషకాహారం అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. కొత్తూరు రైతువేదికలో శనివారం సత్తుపల్లి మండల స్థాయిలో ఐసీడీఎస్ పోషణ మాసం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. చిన్నారులకు అన్నప్రాసనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మెహరున్నీసా బేగం, ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దోమా ఆనంద్, గాదె చెన్నారావు, వెంకటరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు గంగాజలం, వసంతరాణి, భవాని, మహాలక్ష్మి, రమాదేవి, రజిని, సుజాత, కమల, ప్రసాద్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలకు రూ.2 కోట్లు మంజూరు

సత్తుపల్లి ప్రభుత్వ ఎస్‌బీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తెలిపారు. ఈ మేరకు శనివారం కళాశాలలో జరిగిన స్వాగత కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కళాశాల భవనాలకు ప్రభుత్వ అనుమతులు రాగానే నిర్మాణ పనులు చేపడతామన్నారు. అనంతరం డీఐఈఓ కె.రవిబాబును అధ్యాపకులు, విద్యార్థులుసత్కరించారు. ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పోటీ పరీక్షలపై విద్యార్థులకు కాంపిటేటీవ్‌సెల్ కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యాన ఏకేఎస్ ఐఏఎస్ అకాడమి సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ ఎం.శ్రీనివాస్‌తో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం.గోపి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూత్‌లెవల్ ఓటర్ల గుర్తింపు చేపట్టండి



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ రాంబాబు

వైరా: వైరా మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని పంచాయతీల్లో బూత్‌లెవల్ ఓటర్ల నమోదు, పాత ఓటర్లు షిఫ్టింగ్ వంటి వివరాలను సేకరించాలని డీఎల్‌పీఓ, వైరా నియోజకవర్గ ప్రత్యేకాధికారి డాక్టర్ రాంబాబు ఆదేశించారు. శనివారం వైరా మున్సిపల్ కార్యాలయంలో ఓటరు జాబితాపై పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, బీఎల్‌ఓలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలలో కొత్త ఓటర్లను చేర్పించి మరణించిన వారి ఓట్లను తొలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ యు.గురులింగం, పాల్గొన్నారు.

ఆరోపణలు నిరాధారం



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డిపై సీపీఎం నాయకులు నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని, అవాస్తవాలు మాట్లాడొద్దని కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు అన్నారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలో లక్షలాది రూపాయలు సొంత నిధులతో యరమల పూర్ణచంద్రారెడ్డి అభివృద్ధి పనులు చేస్తున్నారని, గ్రామంలో భూమిని సీపీఎం కార్యకర్తలే కొందరు ఆక్రమించారన్నారు. ఈ సమావేశంలో నాయకులు శీలం ప్రతాపరెడ్డి, దేవరకొండ శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, గుడేటి బాబురావు, రాజీవ్‌గాంధీ, కంచర్ల వెంకటనర్సయ్య, దేవరకొండ అనిల్, తదితరులున్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

కొణిజర్ల: కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేప స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎస్‌పీడీ) కార్యాలయం ముట్టడిని జయప్రదం చేసి చలో హైదరాబాద్‌కు తరలిరావాలని తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బాగాంధీ వర్కర్ల సంఘం గౌరవాధ్యక్షుడు ఆవుల అశోక్ కార్యదర్శి రాధమ్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండలంలోని బస్వాపురంలో గల కస్తూర్బాగాంధీ పాఠశాల ఎదుట నిరశన ప్రదర్శన చేసి కరపత్రాలు విడుదల చేశారు. పుల్లయ్య, బాబు, తులసి, అనిత, మణి, లక్ష్మి, జ్ఞానమ్మ, నూర్జహాన్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అనధికార మైనింగ్‌పై చర్యలు

ఎర్రుపాలెం: అనధికారికంగా ఎక్కడైనా మైనింగ్ జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎర్రుపాలెం తహసీల్దార్ ఎం.ఉషాశారద తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆమె మాట్లాడుతూ తమ కార్యాలయం నుండి కేవలం క్వారీల యజమానులకు భూమిపై ఎన్ఓసీ జారీ చేస్తారని, ఆ తదుపరి మైనింగ్ శాఖకు పంపిస్తామని చెప్పారు. కాగా, మండలంలోని రాజుపాలెం, మామునూరు, తాటిగూడెం, పెద్దగోపవరంలో అధికారిక క్వారీలు ఉన్నాయని చెప్పారు. ఇరవై ఏళ్ల లీజ్‌తో రాజుపాలెంలో క్వారీ కొనసాగుతుండగా, మిగతా వాటికి తాత్కాలికంగా అనుమతులు తీసుకున్నారని తెలిపారు. ఇవి కాక అనధికారికంగా ఎక్కడైనా మైనింగ్ జరిగితే తమకు సమాచారం ఇస్తే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెల్లడించారు. ఆర్ఐలు రవికుమార్, జగదీష్, సిబ్బంది ఉన్నారు.

లక్ష్యం దిశగా సాగాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీన్‌బాబు

చింతకాని: విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ నవీన్‌బాబు తెలిపారు. మండలపరిధిలోని నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం నిర్వహించారు. శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు లింగయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లయ్య, అధ్యాపకులు కృష్ణార్జునరావు, రాంబాబు, వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సందడి

బతుకమ్మ వేడుకల సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థినులు సంప్రదాయ వస్త్రాలంకరణలో సందడి చేశారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ ఉపాధ్యాయులు, విద్యార్థినులు నృత్యం చేశారు. అనంతరం దగ్గరలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



మధిర: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



కారేపల్లి: కస్తూర్బా గురుకుల పాఠశాలలో..



సత్తుపల్లిరూరల్: సిద్ధారంలో..



సత్తుపల్లి: జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



ఏన్కూరు: బురదరాఘవాపురం ప్రభుత్వ పాఠశాలలో..



కల్లూరురూరల్: నారాయణపురంలో..



పెనుబల్లిలో..



ఎర్రుపాలెం: వెంకటాపురంలో..



ముదిగొండ: సాయిమెరిట్ హైస్కూల్‌లో..



తల్లాడ: బిల్లుపాడులో..